క్లుప్తంగా

పెట్టుబడులు తగ్గించుకోండి



రికార్డులను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారి అభినాష్‌వర్మ

రాయికోడ్(అందోల్): వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటించి రైతులు పంటల సాగులో పెట్టుబడులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందాలని వ్యవసాయశాఖ అధికారి అభినాశ్‌శర్మ సూచించారు. మండల పరిధిలోని ఇందూరు, నల్లంపల్లి సొసైటీ కార్యాలయాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ద్వారా రైతులకు పంపిణీ చేసిన యూరియా వివరాలను సేకరించి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మోతాదుకు మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించొద్దన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాయికోడ్ డీసీసీబీ మేనేజర్ ధనుంజయ్, ఫీల్డ్ ఆఫీసర్ రాములు, కార్యాలయ కార్యదర్శులు విజయ్, మైబుబ్‌జాని పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి



బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): అర్హులైన రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీరాజ్, రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పంట రుణాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని నిజాంపూర్ ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఫైనాన్స్‌ల్లో అప్పులు తీసుకుని అప్పులపాలైన రైతులకు ఎస్‌బీఐ బ్యాంక్ పంట రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం పంట రుణాలను మంజూరు చేయాలని బ్యాంకు మేనేజర్ కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు సంగిశెట్టి, రాంరెడ్డి, మల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

నీలం మధుకు మద్దతుగా ర్యాలీ



నిరసన తెలుపుతున్న ముదిరాజ్ సంఘాల నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని చిట్కుల్ సర్పంచ్ నీలం మధుకు ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయించేలా సీఎం కేసీఆర్ పునరాలోచించాలని కోరుతూ ముదిరాజ్ సంఘాల నాయకులు శనివారం బొల్లారంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లకు చట్టసభల్లో ప్రాధాన్యతను కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్, నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'సేవలను గుర్తించే పదవి ఇచ్చారు'

జహీరాబాద్: 15 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజలకు సేవలందిస్తూ వస్తున్నందునే సీఎం కేసీఆర్ గుర్తించి తనకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారని వై.నరోత్తం అన్నారు. శనివారం జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో ప్రయాణ స్వీకారం చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మసూద్ హుసేన్, శ్రీకాంత్, శికారి గోపాల్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

- వినాయక మట్టి ప్రతిమల పంపిణీ



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పర్యావరణ పరిరక్షణ బాధ్యత అందరి బాధ్యత అని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ రాజీవ్‌చౌక్‌లో శనివారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మట్టి విగ్రహాలతో నిమజ్జన సమయాల్లో నీటి జీవరాశులకు హాని జరగదని వివరించారు. మున్సిపల్ చైర్మన్ రుబీనానజీబ్, వైస్‌చైర్మన్ పరశురాం, కమిషనర్ మల్లారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, కౌన్సిలర్లు స్వప్నఅభిషేక్ షెట్కార్, సంధ్యారాణిరామకృష్ణ, శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేష్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు నవాబ్ పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయంలో నాగల్‌గిద్ద మండలం ఏస్గి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వార్డుసభ్యులు సురేఖ బస్వరాజ్, మాజీ సభ్యుడు ఈశ్వర్, నాయకులు నర్సప్ప, జగన్నాథ్, మారుతి, సోపాన్, భాస్కర్ పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని కృష్ణాపూర్‌కు చెందిన ఫయాద్ విద్యుదాఘాతంతో మృతి చెందగా పరిహారంగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. ఖేడ్‌కు చెందిన విజయమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమె ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రుబీనానజీబ్‌లు పరామర్శించారు.

'ఖేడ్'లో మిల్లెట్ విక్రయ కేంద్రం

మహిళల అభ్యున్నతి కోసం మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సొంత నిధులతో మిల్లెట్ విక్రయ కేంద్రానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మండలంలోని సీతారాంతండాలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాలను ప్రారంభించారు. అదేవిధంగా చాప్టా(కె)లో రూ.5లక్షలతో నిర్మించనున్న పాండురంగ ధర్మశాలకు శంకుస్థాపన చేశారు. చాప్టా(కె)కు చెందిన రుక్మొద్దీన్ గెదే ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందగా పరిహారంగా మంజూరైన రూ.40వేల చెక్కును పంపిణీ చేశారు.

చెక్కు అందజేత

కంగ్టి(నారాయణఖేడ్): మండల పరిధిలోని పత్తునాయక్ తండాలో ఇటీవల విద్యుదాఘాతంతో మృతి చెందిన వెంకట్‌నాయక్ భార్య వాలుబాయికి మంజూరైన రూ.5 లక్షల చెక్కు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అందజేశారు. సర్పంచ్ గోదావరిబస్వరాజ్, ఖేడ్ జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, నాయకులు చంద్రశేఖర్, కొమ్ము శేఖర్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో మైనార్టీ బంధు, బీసీ బంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, జీఓ 58, 59 ద్వారా జారీ అయిన రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను మంత్రి హరీశ్‌రావుతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో పటాన్‌చెరు నియోజకవర్గానికి 10శాతంగా స్థానిక కోటా కింద కేటాయించాలని మంత్రి హరీశ్‌రావును విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాలను విడతల వారీగా అర్హులైన లబ్ధిదారులందరికీ అందజేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, కలెక్టర్ శరత్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

యాదవ సంఘం భవన స్లాబ్ పనులు ప్రారంభం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న యాదవ సంఘం భవనానికి స్లాబ్ పనులను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, వైస్‌చైర్మన్ రాములుగౌడ్, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మాణిక్‌రావు



గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్: గొల్ల, కురుమల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామంలో శనివారం పలువురు లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. కులవృత్తులను బలోపేతం చేయడం ద్వారా అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. కార్యక్రమంలో గొల్ల, కురుమ యాదవ సంఘం తాలూకా అధ్యక్షుడు రమేష్‌బాబు, కార్యదర్శి పెద్దగొల్ల నారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, పట్టణ అధ్యక్షుడు మొహియొద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు విజయ్‌కుమార్, నారాయణ, మాణిక్యమ్మ, మచ్చేందర్, శెట్టి రాథోడ్, సురేష్, చిన్నారెడ్డి, కరణ్, విజయ్, చందర్, రాజు, ఇస్మాయిల్, రాములు, హీరూరాథోడ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు



జహీరాబాద్ టౌన్: మంత్రి హరీశ్‌రావు నుంచి అవార్డు అందుకుంటున్న సర్పంచ్ సగుణమ్మ



పుల్‌కల్: అవార్డు అందుకుంటున్న సర్పంచ్ లక్ష్మి

జహీరాబాద్ టౌన్: 2023 సంవత్సరానికి గాను స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు మొగుడంపల్లి పంచాయతీకి దక్కింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుగుణమ్మ శనివారం మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం సర్పంచ్ సుగుణమ్మ మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీకి అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు విజయమోహన్‌రెడ్డి, కార్యదర్శి సుభాష్‌గౌడ్, మన్నాపూర్ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గొంగ్లూర్ గ్రామ పంచాయతీకి అవార్డు

పుల్‌కల్(అందోల్): మండల పరిధిలోని గొంగ్లూర్ గ్రామ పంచాయతీకి జిల్లా స్థాయి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డు లభించింది. శనివారం సంగారెడ్డిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్‌కు ఆర్థికమంత్రి హరీశ్‌రావు అవార్డును అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ శరత్, ఎంపీఓ శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని పోతులబోగుడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త జబ్బ ప్రభు శుక్రవారం గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ శనివారం గ్రామానికి వెళ్లి మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు, నాయకులు సంగిశెట్టి, శ్రీకాంత్, అనిల్, యాదగిరి, బాలయ్య ఉన్నారు.

నర్సింహులు నివాళి..

సంగారెడ్డి మున్సిపాలిటీ: ఆందోల్ మండలంలోని చౌటకూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త నర్సింహులు శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సమస్యల పరిష్కారంపై సభ్యుల నిలదీత

వాడివేడిగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ యాదమ్మ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ఐకేపీ సమావేశ మందిరంలో ఎంపీపీ తొంట యాదమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా కొనసాగింది. యెట్టిగడ్డ సంఘం గ్రామంలో మిషన్ భగీరథ పనులను పూర్తిచేసి నీళ్లు ఇవ్వాలని నాలుగున్నర ఏళ్లుగా కోరుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని సర్పంచ్ నర్సింహులు వాపోయారు. గొల్ల, కురుమలకు ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేసేందుకు ఇతర రాష్ట్రాల్లో గొర్రెలను కొనుగోలు చేస్తుండడంతో గొర్రెకాపరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి నగదు బదిలీ చేస్తే గొర్రెలను స్థానికంగానే కొనుగోలు చేస్తారని, అభివృద్ధి పనులను ప్రారంభించే సమయాల్లో వేసే శిలాఫలకాల్లో అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఎంపీటీసీ శ్రీనివాస్ వాపోయాడు. దళితబంధు పథకం అమలులో ఎంపీడీఓ పూజ అధికార పార్టీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని కోల్కూర్ సర్పంచ్ భూపాల్‌డ్డి, వెంకటాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్ అన్నారు. దీంతో స్పందించిన ఎంపీడీఓ తాను నియమ, నిబంధనల మేరకే విధులు నిర్వహిస్తున్నానని వ్యక్తిగతంగా మాట్లాడొద్దని ఎంపీడీఓ సభ్యులకు సూచించారు. అనంతరం విద్యా, వైద్యం, పశుపోషణ, ఉద్యానవన తదితర శాఖల పనితీరుపై చర్చించారు. సమావేశంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ లావణ్య

సంగారెడ్డి టౌన్: మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ లావణ్య అన్నారు. సంగారెడ్డి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల సమస్యలు, సీసీ రోడ్లు తదితర అంశాలను సభ్యులు సమావేశంలో లేవనెత్తారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి తప్పనిసరిగా సభ్యులు, అధికారులు హాజరుకావాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య, జెడ్పీటీసీ సునీతామనోహర్‌గౌడ్, ఎంపీడీవో రవీందర్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మహిపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులు చేపట్టడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ మహిపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు వివిధ సమస్యలను వివరించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ హామీనిచ్చారు. సమావేశంలో ఎంపీడీఓ సుజాత, వైస్ ఎంపీపీ ప్రయగబాయి, డాక్టర్ విజయ్‌కుమార్, ఏఓ శశాంక్, ఎంఈఓ శంకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, సర్పంచ్‌లు సంజీవరెడ్డి, బిరదర్ రవీందర్‌రావు, రవిపాటిల్, విజయ్‌కుమార్, జంగం స్వప్న, సత్తమ్మ, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పట్టణంలోని బసవేశ్వర విగ్రహం నుంచి బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రవి, బీజేపీ పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, అమీన్‌పూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఆగారెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో బీజేపీ బైక్‌ర్యాలీ

నారాయణఖేడ్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జాతీయ జెండాలతో నారాయణఖేడ్‌లో బీజేపీ నాయకులు శనివారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, నాయకులు మారుతిరెడ్డి, రజినీకాంత్, సాయిరాంపాల్గొన్నారు. అదేవిధంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో పట్టణంలో విద్యార్థుల ర్యాలీ నిర్వహించారు.



నారాయణఖేడ్‌లో బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

సంక్షిప్త వార్తలు

◆ సాయిపేటను సందర్శించిన విద్యార్థులు

వట్‌పల్లి(అందోల్): సికింద్రాబాద్‌లోని టీఎస్‌ఐఐటీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు శనివారం హ్యాండ్‌లూమ్ ప్రాజెక్ట్‌పై మండల పరిధిలోని సాయిపేట గ్రామాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గొల్లకాపారుల వద్దకు వెళ్లి గొర్రెల నుంచి తీసిన ఉన్నితో గొంగడి ఎలా తయారు చేస్తారు.. ఉన్ని దారాన్ని మగ్గాలపై వేసే విధానం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

◆ విరాళం అందజేత

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపాలిటీ 17వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి శనివారం ప్రారంభించారు. మండపం ఏర్పాటుకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రూ.5లక్షల విరాళం అందించినట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, కోఆప్షన్ సభ్యుడు రాములు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


◆ సోలక్‌పల్లిలో వైద్యశిబిరం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని సోలక్‌పల్లి గ్రామంలో శనివారం హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో ఏషియన్ పెయింట్స్ యాజమాన్యం సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ స్వాతి, నిర్వాహకులు రాజు పాల్గొన్నారు.

◆ మంత్రిని కలిసిన చంద్రారెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్, బీఆర్‌ఎస్ నేత చంద్రారెడ్డి శనివారం మంత్రి హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంత్రి తనను అడిగి తెలుసుకున్నారని చంద్రారెడ్డి తెలిపారు.

◆ ధర్నా, రాస్తారోకో



హత్నూర(సంగారెడ్డి): మండల పరిధిలోని మంగాపూర్ గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో అర్హులకు అన్యాయం జరిగిందంటూ ఆగ్రహిస్తూ గ్రామస్తులు శనివారం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. 30 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో సర్పంచ్, ఎంపీటీసీలు వారి అనుచరులకే ఎంపిక చేశారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న హత్నూర ఎస్‌ఐ సుభాష్ ఆందోళనకారులకు నచ్చజెప్పి ధర్నా విరమింపచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఒగ్గు యాదగిరి, నాయకులు దేవులపల్లి నవీన్‌కుమార్, సత్యనారాయణ, శేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ వినికిడి లోపంపై అవగాహన

సంగారెడ్డి మున్సిపాలిటీ: అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో తెలంగాణ ఇఎన్‌టీ వైద్యుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వినికిడిలోపంపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి హనుమంతరావు హాజరయ్యారు. కార్యక్రమంలో సంగారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ అనిల్‌కుమార్, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాధిక, పెడియాట్రిక్స్ విభాగాధిపతి డాక్టర్ షబ్బీర్, ఈఎన్‌టీ విభాగాధిపతి డాక్టర్ రత్న కుమారి, ఆర్‌ఎంఓ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

◆ పరిశ్రమలో స్వల్ప అగ్నిప్రమాదం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని గడ్డపోతారం పారిశ్రామికవాడలోని హెటిరో పరిశ్రమలో శనివారం స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పరిశ్రమలోని హెచ్‌బ్లాక్‌లో రసాయనాలను కలుపుతుండగా ఒక్కసారిగి మంటలు చెలరేగినట్టు పరిశ్రమ ప్రతినిధులు, కార్మికులు తెలిపారు. యాజమాన్యం స్పందించి మంటలను సకాలంగా ఆర్పివేయడంతో ఎలాంటి ప్రాణహాని జరగలేదన్నారు.

◆ టాస్క్ ద్వారా అదనపు నైపుణ్యాలు

జహీరాబాద్ టౌన్: టాస్క్ ద్వారా అదనపు నైపుణ్యాలు లభిస్తాయని శిక్షకులు దశరథ్‌రాంరెడ్డి అన్నారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో వారం రోజుల పాటు టాస్క్ ద్వారా నిర్వహించిన శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్, నైతిక విలువలు ఎంతో అవసరమన్నారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందచేశారు.

◆ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

సంగారెడ్డి టౌన్: ఈ నెల 22న ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న కల్లుగీత కార్మికుల మహాధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం సంగారెడ్డిలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్నగౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడు కష్టాగౌడ్ పాల్గొన్నారు.

◆ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

సంగారెడ్డి టౌన్: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హనుమంతరావు అన్నారు. శనివారం ఎస్‌బీఐఆర్‌టీ, ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో బ్యూటీ పార్లర్, మగ్గం వర్క్స్‌లో శిక్షణ పొందుతున్న మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ సంస్థ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్, శిక్షకులు పాల్గొన్నారు.

◆ బీమాచెక్కు అందజేత



జిన్నారం(పటాన్‌చెరు): ఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అంజిరెడ్డి, గోదావరిలు నిరుపేదలైన డ్రైవర్‌లకు ఉచితంగా ప్రమాద బీమా పాలసీలను చేయించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉంటున్న పూజారి రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఎస్‌ఆర్ ట్రస్టు ద్వారా మంజూరైన రూ.20లక్షల బీమా చెక్కు మృతుడి భార్య సరస్వతికి శనివారం అంజిరెడ్డి, గోదావరిల సమక్షంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. బీజేపీ నాయకులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఆనంద్‌కృష్ణారెడ్డి, కౌన్సిలర్‌లు శ్రీకాంత్‌యాదవ్, శ్రీకాంత్, సాయికిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ విజయభేరిని విజయవంతం చేయండి

పటాన్‌చెరు టౌన్: నేడు తుక్కుగూడలో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగసభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పొరేటర్ సపాన్నదేవ్ పిలుపునిచ్చారు. విజయభేరి సభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు శ్రీశైలం, జంగిర్, కుంచల కిషన్ పాల్గొన్నారు.

అధికసంఖ్యలో తరలివెళ్లాలి

జిన్నారం(పటాన్‌చెరు): హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నేడు నిర్వహించనున్న విజయభేరి సభకు ప్రజలు అధికసంఖ్యలో తరలివెళ్లాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ పిలుపునిచ్చారు.

◆ నేడు రక్తదాన శిబిరం

నారాయణఖేడ్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం పురస్కరించుకొని ఈ నెల 17న ఆదివారం ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ కొటాలే రజినీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

◆ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పటాన్‌చెరు టౌన్: అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని శనివారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించేవరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు.